నేటి దినపత్రిక

# సూర్య

గురువారం 08 ఫిబ్రవరి 2024 పేజీలు 8

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

# ఆత్మకూరు బిసినేతకు అవకాశం లభించేనా!!

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** నెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజక వర్గంలో చిన్నపిల్లల వైద్య నిపుణులుగా, సీనియర్ రాజకీయ నాయకుడుగా ఉన్న డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్యకు రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అవకాశం లభించేనా అని ఆయన అను చరశ్రేణులు చర్చించుకుంటున్నారు. లహీన వర్గాలకు చెందిన నాయకుడు, ఆత్మకూరు మండల మాజీ జెడ్పిటిసి మెంబర్, గతంలో జిల్లా కాంగ్రెస్ ప్రధానకార్యదర్శిగా, ఆత్మకూరు పట్టణ తెలుగు దేశం అధ్యక్షుడుగా, నేడు వైసిపి నేతగా, మున్సిపల్ ద జెసిఎస్ కన్వీనర్‌గా దాదాపు మూడు దశాబ్దాలు గా అటువైద్యసేవతో పాటు ఇటు నాయకుడుగా కొనసాగుతున్నారు.

బిసి నేతగా, ఆర్థికవెసులుబాటు కలిగిన నేతగా, ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గాల్లో అశేషఅనుచరగణం కలిగిన నేతగా ఉన్న డాక్టర్ ఆదిశేషయ్య మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ బొమ్మిరెడ్డి సుందరరామిరెడ్డి, బొల్లినేని కృష్ణయ్యనాయుడు, మాజీ మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, మేకపాటి గౌతంరెడ్డి, తాజా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డికి అత్యంత అనుచరుడు కాగా తగిన ప్రాధాన్యత లభించలేదని ఆయన అనుచరులు ఆవేదనచెందుతుంటారు. డాక్టర్ సుందరరామిరెడ్డి హయాంలో జెడ్పిటిసి మెంబర్ అవకాశం రాగా మిగతా వారి హయాంలో పార్టీపదవులే తప్ప చట్టసభల్లో అవకాశం లభించలేదని, ఇంతటి సీనియర్‌కు ఇక ఎన్నటికి లభిస్తుందని కూడా వారు చర్చించుకుంటున్నారు అసెంబ్లీ ఎన్నికల సమయాల్లో బలహీనవర్గాలకు ఏమైనా అవకాశం లభిసుస్తుందా అని ఎదురు చూడడం, ఛాన్స్ దొరకకపోవడం, తదుపరి ఈనియోజకవర్గంలో బిసిలకు ఏమైనా నామినేటెడ్ పోస్టులు లభించగలవని ఆశపడడం, నిరాశ చెందడం పరిపాటిగా మారింది. 2004 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఈ నియోజకవర్గంలోని బిసిలు ఆత్మకూరు ఎమ్మెల్యే టిక్కెట్ లభించగలదని ఆశపడ్డారు. రాకపోగా 2009లోనైనా లభిస్తుందని ఆశించారు. కానీ ఆ ఎన్నికల్లో ప్రజారాజ్యం తరపున ముస్లింలకు టిక్కెట్ లభించింది. కానీ ముస్లింలు బిసిలుగా భావించే పరిస్థితి లేదని, ఇతర బిసిల్లో ఛాన్స్ రావాలని, కావాలని



ఆకాంక్షించారు. అయితే ఆ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ తరపున ఆత్మకూరు బిసిలకు లేదా మహిళలకు అసెంబ్లీ సీటు కేటాయించే విషయం బాగా చర్చనీయాంశంగా మారి 2014లో పరిశీలిద్దామని భావించారు. కానీ 2014లో కాంగ్రెస్ తరపున నెల్లూరు అసెంబ్లీ టిక్కెట్ బిసిలకు కేటాయించడంతో ఆత్మకూరు విషయం

మిగతా 2లో

# నెల్లూరు- ఆత్మకూరు జాతీయ రహదారి నవీకరణపై వేమిరెడ్డి ప్రశ్నలు



**నెల్లూరు,మేజర్‌న్యూస్:** రాజ్యసభ సభ్యులు, జిల్లా పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి రాజ్యసభలో ఈ రోజు ఆం ధ్రప్రదేశ్ లో ప్రత్యేకించి నెల్లూరులో జాతీయ రహదారి అంశంపై పలు ప్రశ్నలు వేశారు. ఆత్మకూరు, నెల్లూరు సెక్షన్ మధ్య 695.000 కిలోమీటర్ల నుంచి 741.950 కిలోమీటర్ల వరకు ఎన్.హెచ్-67 పునరావాసం, నవీకరణకు రూ.297 కోట్ల అంచనా వ్యయంతో ఆమోదం పొందిన మాట వాస్తవమేనా?, ఈ ప్రాజెక్టు కోసం ఇప్పటికే సుమారు రూ.40 కోట్లు ఖర్చు చేశారనేది కూడా వాస్తవమేనా?. అయితే ఈ ప్రాజెక్టు తొలగించ బడిందనేది వాస్తవం కాదా?, అలా అయితే, దానికి గల కారణాలు ఏమిటో తెలియజేయాలని కోరారు. ఈ ప్రశ్నలకు కేంద్ర జాతీయ రహదారులు, రోడ్డు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ సమాధానమిచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లోని ఆత్మకూరు-నెల్లూరు మధ్య ఎన్‌హెచ్-67 లో 695.000 కిలోమీటర్ల నుంచి 741.950 కిలోమీటర్ల వరకు పునరావాసం, అప్‌గ్రెడేషన్ పనులను కేంద్ర మంత్రిత్వ శాఖ

మిగతా 2లో

# బీసీలపై రాజకీయ కుట్ర..!

- ఓట్లు కావాలి.. కానీ సీట్లు ఇవ్వరు
- అనిల్ యాదవ్‌ను మార్చడంలో ఆంతర్యం ఏమిటో..!!
- ఎమ్మెల్యే, ఎంపీ టికెట్లు ఇస్తే సత్తా చాటుతాం
- బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఒట్టూరు సంపత్



**నెల్లూరు ,మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో యాదవులకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అన్యాయం చేస్తుందని బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొట్టూరు సంపత్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. పల్నాడు నుండి విశాఖ వరకు.. విశాఖ నుండి నెల్లూరు వరకు యాదవులకు సరైన గుర్తింపు లేదని పేర్కొన్నారు. బుధవారం నెల్లూరులోని తన నివాసంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంపత్ యాదవ్ మాట్లాడారు. నెల్లూరు సిటీ ఎమ్మెల్యే పోలుబోయిన అనిల్ కుమార్ యాదవ్ ను నరసరావుపేటకు మార్చడంలో ఓ సామాజిక వర్గం కుట్ర దాగి ఉందని ఆరోపించారు. పల్నాడులో ఎమ్మెల్యే లందరూ ఓసి లు కావడంతో ఎంపీగా బీసీలకు అవకాశం కల్పించామని అనడం హాస్యాస్పదమన్నారు. కడపలోను ఎమ్మెల్యే లందరూ ఓసీలు కావడానికి ఆయన గుర్తు చేశారు. ఇక్కడ కూడా ఎంపీగా బీసీకి అవకాశం కల్పించవచ్చుగా అంటూ ప్రశ్నించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక 300 మంది బీసీలు హత్యకు గురయ్యారని తెలిపారు. నలుగురు ధనవంతులకు

మిగతా 2లో

# గ్రామ జల సంఘాల ద్వారా జల్ జీవన్ మిషన్ పనులు

- పక్కా ప్రణాళికతో చర్యలు చేపట్టండి - ఇంటర్, టెన్త్ పరీక్షల ఏర్పాట్లపై దృష్టి పెట్టాలి
- డీ వార్మింగ్ డే ను విజయవంతం చేయాలి - కలెక్టర్ హరినారాయణన్




**నెల్లూరు, (కలెక్టరేట్ ) మేజర్ న్యూస్ :** గ్రామాల్లో ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్ అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన జల్ జీవన్ మిషన్ పనులను స్వయం సహాయక సంఘాల్లోని మహిళలతో ఏర్పాటైన గ్రామ జల సంఘాల ద్వారా చేపట్టేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం. హరి నారాయణన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జల్జీవన్ మిషన్, టెన్త్, ఇంటర్ పరీక్షల ఏర్పాట్లు, జగనన్న ఆరోగ్య సురక్ష-2, వైయస్సార్ ఆరోగ్య శ్రీ స్మార్ట్ కార్డుల పంపిణీ, ఆయుష్మాన్ భారత్ ఈ కేవైసీ, జగనన్నకు చెబుదాం, సచివాలయాల్లో రిజిస్ట్రేషన్లు, చుక్కల భూములు, పెండింగ్ రెవెన్యూ సమస్యలపై జిల్లా అధికారులు, ఆర్డీఓలు, తహశీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో లతో బుధవారం తిక్కన ప్రాంగణం నుండి కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో జల్ జీవన్ మిషన్ పనుల విధివిధానాలపై ఈనెల 10 లోపు గ్రామ జల సంఘాలకు అవగాహన, శిక్షణ కల్పించేందుకు చర్యలు చేపట్టాల న్నారు. జల సంఘాల ద్వారా చేపట్టనున్న పనులకు అంచనాలు తయారు చేయాలని, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ, డి ఈ నుంచి సాంకేతిక అనుమతి పొందాలన్నారు. అలాగే జల సంఘాల

మిగతా 2లో

# బీసీలపై రాజకీయ కుట్ర..!

అవకాశం కల్పిస్తే బీసీలకు న్యాయం చేసినట్టు కాదని వ్యాఖ్యానించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి బీసీల సహకారంతో మనుగడ సాగిస్తున్న విషయాన్ని సంపత్ యాదవ్ గుర్తు చేశారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి బీసీలకు పెద్దపీట వేయాలని, ఆ దిశగా సీట్ల కేటాయింపులో ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. నెల్లూరు జిల్లా నుండి బీసీలు చట్టసభలకు వెళ్లే అవకాశాన్ని ఎందుకు కల్పించలేక పోతున్నారని ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అంగ, అర్థబలాల్లో అందరికీ ధీటుగా ఉన్న బీసీలకు సరైన గుర్తింపు లభించడం లేదని అన్నారు. జిల్లాలో రాజకీయంగా ఎవరికి అవకాశం ఇచ్చిన యాదవులంతా పెద్దన్న పాత్ర తీసుకొని అండగా నిలుస్తామని చెప్పారు. చట్ట సభల్లో రాజ్యాధికారం పొందడం మా హక్కు అని స్పష్టం చేశారు. అన్ని రాజకీయ పార్టీలు నెల్లూరులో బీసీలకు అసెంబ్లీ, పార్లమెంట్ సీట్లు ఇచ్చే అవకాశాన్ని పరిశీలించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. బీసీల పక్షాన నిలవని రాజకీయ పార్టీలను మూకుమ్మడిగా దూరంగా పెడతామన్నారు. నెల్లూరు సిటీలో ముస్లింలకు అవకాశం ఇవ్వడాన్ని ఆయన స్వాగతిస్తున్నామన్నారు. కానీ బీసీలకు అన్యాయం జరిగితే మాత్రం చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. బీసీలను అనగదొక్కే ప్రయత్నం చేస్తే సహించేది లేదన్నారు. అలాంటి సామాజిక వర్గాన్ని వెలివేసే పరిస్థితి తెచ్చుకోవద్దని తీవ్రస్థాయిలో హెచ్చరించారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని వెంకటగిరి నియోజకవర్గంలో సుమారు 40 వేల నుండి 50 వేల మంది వరకు యాదవులు ఉన్నారని, ఆత్మకూరు, ఉదయగిరి, కావలి నియోజకవర్గం బీసీలు గణనీయంగా ఇప్పటికీ అవకాశం కల్పించడంలో పార్టీలు నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరమన్నారు. జిల్లాలో ఏ ఒక్క యాదవులకే కాదు బీసీల్లో ఏ సామాజిక వర్గానికి ఇచ్చిన అండగా ఉంటామని తెలిపారు. ఎన్నికల సమీపిస్తున్న సమయంలో హడావుడిగా కుల గణన చేయడంలో ఆంతర్యం ఏమిటని సంపత్ యాదవ్ నిలదీశారు. దీని వెనక కూడా కుట్ర ఉందన్నారు. గతంలో చేసిన సాధికార సర్వే గణాంకాలు ఏమయ్యాయని, దీనిపై శ్వేత పత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో యాదవ సంఘం నాయకులు యనమల నాగేశ్వరరావు, బొమ్మి నాగ కిషోర్, అన్నంగి రమణయ్య, కె. నాగేంద్ర, ఎం. వెంకటేశ్వర్లు, ఆవుల శ్రీనివాసులు, విశపు లలితా రామ్, చెవికుల జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ జల సంఘాల ద్వారా జల్ జీవన్ మిషన్ పనులు

పేరుతో బ్యాంక్ అకౌంట్ ప్రారంభించి, ఈఈ అనుమతి పొందిన తర్వాత పనులను ప్రారంభించాలన్నారు. మార్చి నెలలో జరగనున్న ఇంటర్, టెన్త్ పరీక్షలకు సంబంధించి అన్ని ముందస్తు ఏర్పాట్లను సకాలంలో చేపట్టాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష 2.0 శిబిరాల్లో ఓపి రిజిస్ట్రేషన్ సంఖ్యను పెంచాలని, క్షేత్రస్థాయిలో మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. బిపి, షుగర్ పరీక్షలను సకాలంలో చేయాలని సూచించారు. ప్రభుత్వం కొత్తగా ఇస్తున్న ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ వేగవంతం చేసి త్వరగా అందరికీ అందే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంపై ఎం పి డి ఒ లు శ్రద్ధ పెట్టాలన్నారు. ఈ కేవైసీ త్వరగా పూర్తిచేసి కార్డుల పంపిణీ వేగవంతం చేయాలన్నారు. అలాగే ఈనెల 9న జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, గురుకుల పాఠశాలలు, వసతి గృహాల్లో జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని, ఆల్బెండజోల్ మాత్రను భోజనం తర్వాత నమిలి చప్పరించి తీసుకునేలా విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. జగనన్నకు చెబుదాంలో వచ్చిన అర్జీలు నిర్ణీత గడువులోగా అర్జీదారులు సంతృప్తి చెందే విధంగా పరిష్కరించాలన్నారు. గత వారం 14 అర్జీలు రీఓపెన్ అయ్యాయని కలెక్టర్ చెప్పారు. అన్ని శాఖల హెచ్ ఓ డి లు, నోడల్ ఆఫీసర్లు జగనన్నకు చెబుదాం అర్జీలను ప్రతిరోజు పరిశీలించి సరైన పద్ధతిలో ఎండార్స్మెంట్ ఇవ్వాలని సూచించారు.



రిజిస్ట్రేషన్ల ప్రక్రియను వేగవంతం చేయండి : జెసి

జగనన్న ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి ఎంపిక చేసిన గ్రామాల్లో రిజిస్ట్రేషన్ల ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ అధికారులకు సూచించారు. అలాగే ఫ్రీ హోల్డ్ అసైన్మెంట్, చుక్కల భూములు, రీ సర్వే తదితర పెండింగ్ రెవెన్యూ సమస్యలపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి త్వరగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో కన్నమనాయుడు, జిల్లా పంచాయతీ అధికారి సుస్మిత, హౌసింగ్, డ్వామా పీడీలు నాగరాజు, వెంకట్రావు, డిఇఒ గంగాభవాని, జిల్లా వైద్యాధికారి పెంచలయ్య, మత్స్య, పశుసంవర్ధక శాఖ జేడీలు నాగేశ్వరావు, మహేశ్వరుడు, డిప్యూటీ సీఈవో చిరంజీవి, ఇరిగేషన్, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ ఎస్ఈలు కృష్ణమోహన్, రంగవర ప్రసాద్, అశోక్ కుమార్ వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఓబీసీ విద్యార్థులకు జూనియర్ రీసర్చ్ ఫెలోషిప్‌ల కేటాయింపుపై వి.పి.ఆర్ ప్రశ్నలు



నెల్లూరు,మేజర్‌న్యూస్: రాజ్యసభ సభ్యులు, జిల్లా పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి రాజ్యసభలో ఈ రోజు జూనియర్ రీసర్చ్ ఫెలోషిప్‌ల అంశంపై పలు ప్రశ్నలు వేశారు. అధునాతన అధ్యయనాలు మరియు పరిశోధనలను చేపట్టడానికి ఓబీసీ విద్యార్థుల కోసం కేంద్ర ప్రభుత్వం సంవత్సరానికి 1000 జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్‌లను ఇస్తున్న మాట వాస్తవమేనా?, వీటి పరిధి నుంచి m.phil తొలగించి, పీహెచ్‌డీ అభ్యసించడానికే ఈ మొత్తం 1000 jrf లను విస్తరిస్తుందా?, ప్రభుత్వం గత సంవత్సరం జె.ఎఫ్.ఎస్ మొత్తాన్ని సవరించిన మాట వాస్తవమేనా?, అలా అయితే, దాని వివరాలు తెలియజేయాలని కోరారు. దాంతో పాటు ఆంధ్రప్రదేశ్ నుంచి జె.ఎఫ్.ఆర్. మరియు ఎస్.ఆర్.ఎఫ్.లు 2019-20లో 53 నుంచి 2022-23లో 45 కు తగ్గడానికి గల కారణాలు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ ప్రశ్నలకు కేంద్ర సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ సహాయమంత్రి ప్రతిమా భౌమిక్ సమాధానమిచ్చారు. National Fellowship for Other Backward Classes (NFOBC%) కింద 1000 ఫెలోషిప్‌లు కేటాయించిన మాట వాస్తవమేన్నారు. వీటికి ఎంపికలు UGC-NET-JRF, లేదా CSIR-NET-JRF వంటి పరీక్షల్లో వచ్చిన మెరిట్ ఆధారంగా ఉంటుందన్నారు.గత సంవత్సరం JRF, SRF లకు ఇస్తున్న ప్రోత్సాహకాలను సవరించినట్లు తెలిపారు. JRFలకు నెలకు రూ.31 వేల నుంచి రూ.37 వేలు, SRFలకు నెలకు రూ.35 వేల నుంచి రూ.42 వేలకు పెంచినట్లు వివరించారు. ఇక ఆంధ్రప్రదేశ్ లో JRF, SRFల ఎంపికలు మెరిట్ ఆధారంగానే ఉంటాయని స్పష్టం చేశారు.

### ఆత్మకూరు బిసినేతకు అవకాశం లభించేనా!!

వెనుకబడింది. 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ టిక్కెట్ ఇచ్చినా తీసుకునే పరిస్థితి లేకపోవడం, అభ్యర్థులుగా సాధారణ కార్యకర్తలే పోటీచేయాల్సి రావడం, నెల్లూరు వైఎస్ఆర్‌కాంగ్రెస్ తరపున బిసిలకే కేటాయించడం తో ఇక ఆత్మకూరులో ఆలోచించే పరిస్థితే లేకుండా పోయింది. కాగా ఈదఫా వైసిపిలో మాజీమంత్రి, నెల్లూరు అర్బన్ ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌యాదవ్ గుంటూరు జిల్లా నరసారావుపేటలో ఎంపిగా పోటీచేసేలా ఆపార్టీ నిర్ణయించడంతో ఈఎన్నికల్లో ఇరుపార్టీల్లోకూడా బిసిలకు టిక్కెట్ లేనట్లుగా స్పష్టమౌతోంది. బిసిలకు చట్టసభల్లో రిజర్వేషన్ లేకున్నా పార్టీల పరంగా బిసిలకు కేటాయిస్తుందే ఆనవాయి తీగా ఆత్మకూరులో ఛాన్స్ కోసం డాక్టర్ చిల్లూరుకు అవకాశం లభిస్తుందేమో అని యోచిస్తుండగా వైసిపికి సిట్టింగ్ ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డికి టిక్కెట్ ఖరారైంది. దాంతో సమీపంలోని ఉదయగిరి నియోజకవర్గానికైనా పరిశీలించాలని వారంతా ఆకాంక్షిస్తున్నారు. ఆర్థికవనరులతోబాటు కలిగిన వ్యక్తిగా, సీనియర్‌నేతగా, అధికార వైసిపి నేతగా ఉన్న డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య గతంలో కాంగ్రెస్, తెలుగుదేశంలో తమ అనుచర నాయకులు ఆనంరామనారాయణరెడ్డి కానీ, దివంగత మేకపాటి గౌతంరెడ్డికానీ, నేటి ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డికానీ డాక్టర్ చిల్లూరుకు కనీసం వ్యవసాయమార్కెట్‌కమిటీ ఇద్దామన్న ఆలోచన లేకపోవడం విచారకరమని, మరి ఎలాంటి ప్రాధాన్యత లభిస్తుందో ఏంజరుగుతుందో చూడాల్సి ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. జిల్లాలో అటు టిడిపి, ఇటు వైసిపిల్లో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బిసిలకు ఒక్క టిక్కెట్ కూడా లభించే పరిస్థితి లేనందున మరి జిల్లాలోని బిసిలందరి పరిస్థితి ఎలా ఉంటుందో, ఏమైనా మనస్థాపం చెందే పరిస్థితి ఉంటుందా అనేది చూడాల్సి ఉంది.

### నెల్లూరు- ఆత్మకూరు జాతీయ రహదారి నవీకరణపై వేమిరెడ్డి ప్రశ్నలు

రూ.297 కోట్లతో 2014, అక్టోబర్‌లో మంజూరు చేసి 2017, డిసెంబర్ 24న పూర్తి చేశామన్నారు. అయితే ఎన్‌హెచ్ - 16లో చుంచులూరు నుంచి గురివిందపూడి గ్రామం వరకు మరొక కారిడార్‌తో పాటు ప్రస్తుతం ఉన్న బద్వేల్ నుంచి చుంచులూరు వరకు నాలుగు లేన్ల రోడ్డు భారతమాల ప్రాజెక్టు(ఫేజ్-1)(ఇందులో బ్రౌన్ ఫీల్డ్ - 23.440.మీ, గ్రీన్‌ఫీల్డ్ - 84-694) కింద చేర్చబడి కృష్ణపట్నం పోర్టుకు డైరెక్టుగా అనుసంధానం కొరకు అంగీకరించబడిందన్నారు. బద్వేల్ - గురివిందపూడి 4-లేన్ల ప్రాజెక్టు కోసం భూసేకరణ నిమిత్తం రూ.37 కోట్లు ఖర్చు చేశామన్నారు. అయితే ఈ ప్రాజెక్టు తొలగించబడిందనేది అవాస్తవమని స్పష్టం చేశారు.

### టీడీపీ అధికారంలోకి వస్తే నిరుద్యోగ సమస్య ఉండదు.- షేక్. అబ్దుల్ అజీజ్, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు.



నెల్లూరు,మేజర్‌న్యూస్: టీడీపీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య ఉండదని నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ హామీ ఇచ్చారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా 52 వ డివిజన్‌లోని ముస్లిం వీధి లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేసి నారాయణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అజీజ్ మాట్లాడుతూ మీ బిడ్డలు ఉద్యోగాల కోసం ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లాల్సిన అవసరం లేదని ఆంధ్ర రాష్ట్రాన్ని పారిశ్రామిక హబ్ గా మార్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని అన్నారు. చంద్రబాబు పాలన వస్తేనే ప్రజల జీవితాలు మారుతాయని, వైసిపి కి మరో అవకాశం ఇస్తే ఆంధ్ర రాష్ట్ర ప్రజల భవితవ్యం శూన్యం గా మారుతుందని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి మళ్ళీ కల్లబొల్లి మాటలతో ప్రజల ముందుకు వస్తున్నారని ప్రజలు అప్రమత్తతో ఓటు వేయాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కరిముల్లా, ఇక్బాల్, యశ్రబ్, రియాజ్, వెంకయ్య యాదవ్, పాషా మొహిద్దిన్, చోటు, సుధీర్, షాహీనా తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టంతో రైతు ఆత్మహత్య



**కొండాపురం, మేజర్ న్యూస్::** కొండాపురం మండలం గొట్టి గుండాల గ్రామానికి చెందిన పులివర్తి శీను అనే రైతు గత మూడు సంవత్సరములుగా మినుము పంట వేస్తూ నష్టాలు చవిచూస్తూ ఈ సంవత్సరం మినుము, వరి, మిరప పంట వేసి అధిక నష్టాలు రావడంతో గత మూడు రోజుల క్రితం పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడం, జరిగింది. ఆరోజు నుండి నెల్లూరులోని హాస్పిటల్ నందు చికిత్స పొందుతూ ఈరోజు మరణించడం జరిగింది. మృతునికి భార్య ఇద్దరు చిన్న పిల్లలు కలరు. (ఒక పాప, ఒక బాబు )ఈ కుటుంబనికి ఆర్థికంగా ఏమి లేదు.కనుక ఈ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి.

## మర్రిపాడు తాసిల్దారుగా సీతారత్నం



**మర్రిపాడు మేజర్ న్యూస్:** మర్రిపాడు మండల తాసిల్దారుగా సీతారత్నం బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల నేపథ్యంలో భాగంగా బాపట్ల కలెక్టర్ కార్యాలయంలో సూపరిండెంట్ గా పనిచేస్తున్న ఆమె మర్రిపాడు మండల తాసిల్దారుగా విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మండల ప్రజలతో పాటు రాజకీయ నాయకులు అధికారులు తమకు సహకరించాలని కోరారు.

## నందవరం వద్ద రోడ్డు ప్రమాదం

## పొగాకు కూలీకి గాయాలు



**మర్రిపాడు మేజర్ న్యూస్:** మర్రిపాడు మండలంలోని నెల్లూరు ముంబై జాతీయ రహదారిపై నందవరం కూడలి వద్ద బుధవారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది డిసిపల్లి నుండి నందవరం కూడలి వైపుకు పొగాకు పచ్చకు లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ వెనుక భాగాన డోర్ ప్రమాదవశాత్తు ఉన్నట్టుండి ఊడి కింద పడిపోవడంతో వెనుక డోర్ పై కూర్చున్న వ్యక్తికి తీవ్ర గాయాలు అవ్వడంతో, గాయాలు పాలైన వ్యక్తికి హైవే అంబులెన్స్ లో చికిత్స కొరకు ఆత్మకూరు ఆసుపత్రికి తరలించారు, అనంతరం, మండలంలోని పలు ప్రాంతాల రహదారులపై పొగాకు పచ్చకు లోడ్లతో వెళ్లే ట్రాక్టర్లు ఇరువైపులా డోర్ అంచులపై కూలీలు ప్రమాదకరంగా కూర్చుని నిత్యం ఉదయం వేళల్లో రాకపోకలు సాగిస్తుంటారు దీంతో ఎదురుగా వచ్చే వాహనదారులు ఎప్పుడు ఎక్కడ ఏ ప్రమాదం జరుగుతుందో అని భయంతో రోడ్లపై వెళ్లాలంటే జంకుతున్నారు, సంబంధిత అధికారులు దీనిపై దృష్టి పెట్టి ప్రమాదాలు జరగకముందే తగు జాగ్రత్తలు చేపట్టాలని వాహనదారులు వేడుకుంటున్నారు,

## రోడ్డు ప్రమాదంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ కు గాయాలు

**కొండాపురం మేజర్ న్యూస్** కొండాపురం మండలం గానుగాపెంట సచివాలయం ఇంజినీరింగ్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న కీర్తి అనే ఉద్యోగికి ద్విచక్ర వాహన ప్రమాదం జరిగింది. గానుగపెంట నుండి కొండాపురం వస్తుండగా ఆదిముర్తిపురం అరుణాచలం బావి వద్ద కొండాపురం నుంచి ఆదిమూర్తి పురం ద్విచక్రవాహనం మీద వెళుతున్న వ్యక్తులు ఢీ కొట్టారు. దీంతో కీర్తి కు తీవ్ర గాయాలు అయ్యాయి. ఆమెను నెల్లూరులోని అపోలో ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఆమె వాహనాన్ని ఢీ కొట్టిన వారు పొగాకు పని చేసుకునేందుకు వచ్చిన వారుగా కొండాపురం పోలీసులు తెలియజేస్తున్నారు.

# రామకృష్ణ డిగ్రీ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ -2 క్యాంపు ముగింపు సమావేశం.




**అల్లూరు మేజర్ న్యూస్:–** అల్లూరు మండలం రామకృష్ణ డిగ్రీ కళాశాల విద్యార్థులు మరియు సిబ్బంది ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 ప్రత్యేక శిబిరంలో భాగముగా మండలంలోని వుడ్ హౌస్ పేట గ్రామంలో ముగింపు సమావేశము ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో అల్లూరు రిటైర్మెంట్ టీచర్ కొప్పు శ్రీనివాసులు, వుడ్ హౌస్ పేట గ్రామసస్తురాలు బాపట్ల సత్యవతి, రామకృష్ణ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. హరిప్రసాద్ డాక్టర్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇటువంటి సేవా కార్యక్రమాల వలన విద్యార్థుల మానసిక వికాసం సమాజం పట్ల బాధ్యత పెరుగుతాయి అని రిటైర్ టీచర్ కొప్పు శ్రీనివాసులు అన్నారు.రామకృష్ణ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ హరిప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు సేవ కార్యక్రమాల ద్వారా కూడా మంచి పేరు తెచ్చుకోవాలి అని ఆకాంక్షిచారు. సత్యవతమ్మ మాట్లాడుతూ నాకు చదువు లేదు కాని నేను చేసిన సేవలకు కలెక్టర్ ద్వారా మేడల్స్ తీసుకొన్నాను అని మీరు కూడా సేవా కార్యక్రమాలు చేయాలి అని అన్నారు. ఎన్ఎస్ఎస్ పిఓపి. మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ ఏడు రోజుల పాటు నిర్వహించిన క్యాంపు లో చెట్లు నాటడం, పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవడం వంటి అవగాహనా సదస్సులను గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో అల్లూరు , డిగ్రీ మరియు పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.హరిప్రసాద్,రిటైర్ టీచర్ కొప్పు శ్రీనివాసులు, ఎన్ఎస్ఎస్ యూనిట్ పిఓ పి.మల్లికార్జున రెడ్డి మరియు సిబ్బంది ఎం. సుధీర్ సింగ్,ఎస్. ఆనంద్ కుమార్ పాల్గొన్నారు.

# చింతవరం ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించిన కలెక్టర్ డాక్టర్. లక్ష్మీ షా

**చిల్లకూరు మేజర్ న్యూస్:** చిల్లకూరు మండలంలోని చింతవరం గ్రామంలో ఏర్పాటై ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్. లక్ష్మీ షా బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.అన్నీ వైద్య పరికరాలు ఉన్నాయని,స్థానిక ప్రజలు ఈ ఆసుపత్రుల్లోనే వైద్యం చేయించుకోవాలని కలెక్టర్ డాక్టర్ లక్ష్మీ షా సూచించారు.ఆసుపత్రిలో కలియ తిరిగి రోగులకు అవసరమైన వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయా లేదా అని పరిశీలించారు.రోగులకు వైద్య సేవలు ఎలా అందుతున్నాయా అక్కడి వారిని అడిగి తెలుసుకున్నారు.అనంతరం కలెక్టర్ డాక్టర్ లక్ష్మీ షా మాట్లాడుతూ....ప్రవేటు ఆసుపత్రుల కంటే ప్రభుత్వ ఆసుపత్రులు ఎంతో సౌకర్యవంతంగా ఉన్నాయని ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ శ్రీహరి,డీ.పీ.ఎం శ్రీనివాసులు,ఆర్డీవో కిరణ్ కుమార్,తహసిల్దార్ శ్రీనివాసులు,డాక్టర్ పాల్ జాన్సన్,డాక్టర్ సుమ తదితరులు పాల్గొన్నారు.



# సర్పంచ్ కుల వివక్షతను ప్రోత్సహించవద్దు

**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు మండలం కాటేపల్లి పంచాయతీ పరిధిలోని మాధవ నగర్ గ్రామానికి చెందిన యువకులు బుధవారం కాటేపల్లి రైతు భరోసా కేంద్రంలో పంచాయతీ పాలకవర్గం అత్యవసర సమావేశం జరుగుతుండగా కాలనీవాసులు వెళ్లి తమ గ్రామంలో ఫ్లోరిన్ బాధితులు ఎక్కువగా ఉన్నందున దాతల సహకారంతో ప్రభుత్వం మంజూరు చేసిన స్థలములో ఏర్పాటు చేస్తున్న వాటర్ ప్లాంట్ కు అనుమతి నిరాకరించవద్దంటూ ప్రాధేయపడ్డారు ప్రస్తుత అత్యవసర సమావేశం మాదిగలు ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు అవుతుందని ఉద్దేశంతోనే మెజారిటీ వార్డు సభ్యులు ఉన్నారనే ధీమాతో కుల వివక్షత చూపుతూఈ సమావేశాన్ని నిర్వహించి పంచాయతీ అనుమతిని ఇవ్వకుండా వారికి అనుకూలంగా తీర్మానించుకోవడం సరైయింది కాదని చేతులెత్తి నమస్కరిస్తున్నామని తమ వెంట ఏ రాజకీయ పార్టీ నేతలు లేరని దయవుంచి తాము మనుషులమేనని కుల వివక్ష చూపకుండా అనుమతి ఇవ్వాలని వినతి పత్రంలో కోరారు



## బిఎల్వోలకు ఈవీఎంలపై శిక్షణ



**ఉదయగిరి, మేజర్ న్యూస్:** స్థానిక తహసీల్దారు కార్యాలయంలో బుధవారం బీఎల్వోలకు ఈవీఎంలపై అవగాహన దా కల్పించారు. ఈ సందర్భంగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజారమేష్ ప్రేమ్ కు మార్ మాట్లాడుతూ మండలంలోని పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. వీటి పరిధిలోని బూత్ లెవల్ అధికారులు ఓటర్ల జాబితాలను మరోసారి పరిశీలించుకోవాలన్నారు. డబుల్ఎంట్రీలు, డెత్ లు తదితర అంశాలను గుర్తించాలన్నారు. ఈవీఎంలపై అవగాహన పెంచుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ఎన్నికల అ దికారి నెహ్రూబాబు తదితరులు పాల్గొన్నారు.

## హత్యాయత్నం కేసులో ఇద్దరి కి జైలుశిక్ష

**ఉదయగిరి మేజర్ న్యూస్.** మండలంలోని పుల్లాయపల్లి గ్రామానికి చెందిన మహిళపై హత్యాయత్నం కేసులో జైలుశిక్ష విది స్తూ మంగళవారం ఉదయగిరి జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయాధికారి జే.అంజయ్య తీర్పు ఇచ్చినట్లు ఎస్ఐ ఇంద్రసేనారెడ్డి బుధవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు.. 6.4.2018న కంభాల సు జాతపుల్లాయపల్లి చెరువు వద్దకు మేకలను మేతకు తోలుకెళ్లిందన్నారు. ఆ సమయంలో ముగ్గురు వ్యక్తులు ఓ వాహనంలో వచ్చి ఆమెను గొంతునులిమి చంపుతామని బెదిరించి మేకలను వాహనంలోకి ఎక్కించడంతోపాటు ఆమె వద్ద ఉన్న రూ.వెయ్యి నగదును తీసుకెళ్లారన్నారు. అలాగే బండరాయితో కొట్టి చంపేందుకు ప్రయత్నిం చడం తో . ఆమె కేకలు వేయడంతో సమీపంలో ఉన్న గ్రామస్తులు రావడంచూసి అక్కడి నుంచి వారు పారిపోయారు . గతంలో ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. ఈ మేరకు విచారణలో నేరం రుజువు కావడంతో న్యాయాధికారి కడప జిల్లా మైదుకూరుకు చెందిన నాసరి సుంకన్న, కర్నూల్ జిల్లా గ్రామానికి చెందిన శ్రీరామ్ రాజేష్లకు ఏడాదిపాటు జైలుశిక్షతోపాటు ఒక్కొక్కరికి రూ.వెయ్యి చొప్పునజరిమానా విధించార న్నారు.

# నడికుడి-శ్రీకాళహస్తి రైలుమార్గం పురోగతి సాధించేనా...



**- ఈతరంవారు రైలుకూత వినేనా......**

**-బడ్జెట్‌లో కేంద్రనిధులు 450కోట్లు ...**

**-రాష్ట్రనిధులు ప్రశ్నార్థకం...**

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** నెల్లూరు జిల్లాతో పాటు ప్రకాశం, గుంటూరు, చిత్తూరు తదితర మెట్ట జిల్లాలకు ఎంతో ప్రయోజకరమని భావిస్తున్న, ఆయా ప్రాంతాల ప్రజలను దశాబ్దాలతరబడి ఊరిస్తున్న నడికుడి-శ్రీకాళహస్తి రైలు మార్గం పురోగతి ఎప్పటికి సాధిస్తుందో, ఈతరం వారు ఈమార్గంలో రైలుకూత వింటారోలేదో అని పలువురు ప్రశ్నిస్తున్నారు. నడికుడి-శ్రీకాళహస్తి రైలుమార్గం 2021నాటికే పూర్తయ్యేలా ప్రభుత్వాలు నిర్ణయించినా ఈ రైల్వేలైన్ నిర్మాణంలో తీవ్ర జాప్యం జరుగతుండడం, 2020-21 బడ్జెట్‌లో రాష్ట్ర వాటాగా నిధుల కేటాయింపు జరగలేదని ఈ విధంగా అభిప్రాయపడుతున్నారు. కాగా 2021-22 ఆర్థికసంవత్సరంలో మాత్రం కేంద్రప్రభుత్వం ఈరైల్వేలైన్‌కు అత్యంత ఆశాజనకంగా 1501కోట్ల రూపాయలు నిధులు కేటాయించారు. 2022-23 ఆర్థికసంవత్సర కేంద్రబడ్జెట్‌లో 202కోట్ల రూపాయలు కేటాయించారు. తాజాగా 2024-25బడ్జెట్‌లో 450కోట్ల రూపాయలు నిధులు కేటాయించారు. అయితే సమవాటాగా రాష్ట్ర ప్రభుత్వం అంతేమొత్తం కేటాయించాల్సి ఉండగా గత బడ్జెట్లు గమనించాక ఈదపా కూడా బడ్జెట్‌లో నిధులు కేటాయించనందున నిరాశగానే ఉందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల సమయాల్లో మాత్రం ఈ రైల్వేలైన్‌కు అన్ని పార్టీల నాయకులు అనూహ్యంగా ప్రాధాన్యతా హామీలిస్తుంటారే తప్ప అనంతరం ఆ ధ్యాస ఉండడం లేదని కూడా పలువురు చర్చించుకుంటుంటారు. ఈతరంలో పెద్దవాళ్ళైతే తాము ఈమార్గంలో రైలును చూడబోమని అంటుంటారు. అయితే అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో బడ్జెట్ అనగానే ఈదపా మరింత ప్రాధాన్యత లభిస్తుందేమో అంటూ కొండంత ఆశలు పెట్టుకోవడం, అనంతరం నిరాశచెందడం పరిపాటిగా ఉంది. అనాదిగా నెల్లూరు జిల్లాలో ముగ్గురు ఎంపిలుంటుండడం, ఇతర ప్రాంతాల్లో కూడా నెల్లూరీయులు ఎంపిలుగా, కేంద్రమంత్రిగా ఉండడం, వారు అనేక దపాలుగా హామీలివ్వడం, తమవంతుగా వారు గతంలో ప్రయత్నాలు చేసి ఉండడం తెల్సిందే. 2010నుండి బడ్జెట్‌లో ఆశించిన మేరకు నిధులు కేటాయించనందున ఈరైల్వేలైన్ పనులు నత్తనడకన సాగుతున్నాయని, ప్రకాశం,గుంటూరు జిల్లాల్లో కొంతవరకు వేగంగా పనులు జరుగుతుండగా నెల్లూరు జిల్లాలో భూసేకరణకు నిధులు కేటాయించలేదని, అరాకొరా పనులు మాత్రమే జరుగుతున్నందున రైల్వేలైన్ నిర్మాణం నిరాశాజనకంగా ఉందని పలువురు భావిస్తుండేవారు. మెట్టప్రాంతప్రజల 3దశాబ్దాలకలగా ఉన్న నడికుడి-శ్రీకాళహస్తి రైలుమార్గాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని, ప్రభుత్వాలు నిధులుకేటాయించడం లేదంటూ ఆత్మకూరు నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ నలిశెట్టి శ్రీదర్ తరచూ ఆందోళనలు చేస్తుండడంతోపాటు ఏడాది క్రితం ఆమరణనిరాహారదీక్ష కూడా చేపట్టగా అధికారులు తాత్కాలికంగా హామీలిచ్చి విరమింపజేశారు. ఆయన మాత్రం ఈరైల్వేలైన్ పూర్తిచేయాలంటూ తనవంతుగా పోరాటాలు సాగిస్తూనే ఉన్నారు.

**ఆత్మకూరు ఆశలు తీరేదెన్నటికో....**

నడికుడిాశ్రీకాళహస్తి రైలు మార్గంపై ఆత్మకూరు ప్రాంతప్రజలు ఎంతో ఆశలు పెటుకున్నారు. మెట్టప్రాంతమైనందున రైలుమార్గంతో అభివృద్ధి జరుగతుందని ఈప్రాంత ప్రజల్లో గంపెడంత ఆశలున్నాయి. నాలుగు జిల్లాల మెట్టప్రాంతప్రజల ఆశావహవ ఈ రైలుమార్గం అంటుంటారు. ఈరైలుమార్గం ప్రతిపాదనలల్లో తొలిదశ 45.5కిలోమీటర్లు పిడుగురాళ్ళ,శావల్యాపురం, రెండోదశగా 41.95కిలోమీటర్లు గుండ్లకమ్మాదర్శి, వెంకటగిరాఆల్తూరుపాడు, 3వదశగా 95.5 కిలోమీటర్లు దర్శాకనిగిరి, ఆల్తూరుపాడావెంకటాపురం, 4వదశగా 126.16కిలోమీటర్లు కనిగిరాఓబులాయపల్లి ాావెంకటాపురంలుగా నిర్ణయించి 160వంతెనలు, 28ఆర్‌వోబిలు, 144ఆర్‌యుబిలు, పిడుగురాళ్ళ, శావల్యాపురం, వినుకొండ, గుండ్లకమ్మ, వెంకటగిరి రైల్వేస్టేషన్లతోపాటు నూతనంగా నకిరేకల్లు, రొంపిచర్ల, వినుకొండ, దర్శి, పొదిలి, గౌటువారిపల్లి, కనిగిరి, బలిపల్లి, పామూరు, గోళ్ళవారిపల్లి, వింజమూరు, ఆత్మకూరు, ఓబులాయపల్లి, వెంకటాపురం, ఆదూరుపల్లి, రాపూరు, వెల్లంపల్లి, ఆల్తూరుపాడుల్లో స్టేషన్లు నిర్మించాల్సి ఉంది. గతంలో పనబాక లక్ష్మి కేంద్రమంత్రిగా, ఎంపిలుగా మేకపాటి రాజమోహన్‌రెడ్డి, నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి, మాగుంట శ్రీనివాసులురెడ్డి, చింతా మోహన్, గుంటూరు జిల్లాకు చెందిన ఎంపిలు ఈ రైలుమార్గం గురించి పలుదపాలు పార్లమెంటులో చర్చించారు. నిధులు కేటాయించాలని, త్వరితగతిన నడికుడి రైలుమార్గాన్ని పూర్తిచేయాలని కోరారు. తమవంతుగా యత్నించారు. బ్రిటిష్‌హయాంలోనే ఈరైలు మార్గం యోచన రాగా స్వాతంత్ర్యానంతరం తరచూ పాలకులు హామీలివ్వడంతోపాటు అనేక సర్వేలు నిర్వహించారు. గుంటూరు జిల్లా నడికుడినుండి చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తి వరకు ఈరైలు మార్గం నిర్మిస్తే మెట్టప్రాంతాలైన కారంపూడి, వినుకొండ, కురిచేడు, దర్శి, పొదిలి, కనిగిరి, పామూరు, వరికుంటపాడు, దుత్తలూరు, వింజమూరు, ఆత్మకూరు, పొదలకూరు, రాపూరు, డక్కిలి, వెంకటగిరి, తదితర ప్రాంతాల మీదుగా రైలుమార్గ నిర్మాణం బహుళప్రయోజనకరమని అందరూ భావిస్తుంటారు. ప్రకృతివైపరీత్యాలసమయంలో ఈ రైలు మార్గంలో రైళ్ళ రాకపోకలకు ఎలాంటి ఆటంకం ఉండబోదని, తిరుపతి,చెన్నైలకు రవాణా సౌకర్యవంతంగా, దూరం తగ్గడం జరుగుతుందని, ఈప్రాంతాల్లోని మిర్చి., వర్జీనియా పొగాకు, నిమ్మ తదితర ఉత్పత్తుల రవాణా సునాయాసంగా ఉంటుందని, తద్వారా గిట్టుబాటు ధరలు లభిస్తాయని అందరూ భావిస్తుంటారు. కానీ ఎన్ని రైల్వేబడ్జెట్లు వచ్చినా ఈరైలు మార్గానికి మోక్షం లభించడం లేదని, గత యుపిఏ ప్రభుత్వం బడ్జెట్‌లో రెండుదపాలు మొండిచేయి చూపిందని పలువురు విమర్శిస్తుండేవారు. కేంద్రప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం 50శాతం వంతున నిధులు వెచ్చించేలా నిర్ణయం కాగా ఆప్రకారం రెండు ప్రభుత్వాలు భూసేకరణకు, నిర్మాణపనులకు నిధులు సమకూర్చనందునే జాప్యం జరుగుతుందని సర్వత్రా భావిస్తున్నారు.

**మెట్టప్రాంతాలకు వరప్రాదం**

నడికుడిాశ్రీకాళహస్తి రైలుమార్గం నిర్మించడం మెట్టప్రాంతాలకు వరంగా అందరూ భావిస్తుంటారు. 420కిలోమీటర్ల నిడివిగల ఈ రైలుమార్గం నిర్మిస్తే హైదరాబాదు ాచెన్నై, తిరుపతిల మధ్య దూరం బాగా తగ్గుతుంది. 1983లో రైల్వేశాఖ ఈరైలుమార్గం గురించి ప్రాథమిక సర్వే జరిపి 180కోట్ల రూపాయల వ్యయఅంచనా వేశారు. ఈ అంచనాలు ఏళ్ళు గడిచాక విపరీతంగా పెరిగి గత ఎన్నికలనాటికి 1314కోట్లకు పెరిగిగి నేడు 2298కోట్లకు చేరుకుంది. ప్రస్థుతమైతే ఇంకా జాప్యం జరిగితే మరింతగా పెరిగిందని చెబుతుంటారు.ఈరైలు మార్గం పూర్తయితే ఈప్రాంతంలో అభివృద్ధి జరుగతుందని, ఇతర ప్రాంతాలవారికి ప్రయాణభారం తగ్గుతుందని, ఈప్రాంత వ్యవసాయ ఉత్పత్తుల రవాణా సౌకర్యం పెరుగుతుందని, ధరలు ఆశాజనకంగా ఉంటాయని భావిస్తుంటారు. కానీ గత కేంద్రబడ్జెట్‌లో, ఈదపా రాష్ట్ర బడ్జెట్‌లో నిధుల కేటాయింపు నిరాశ మిగల్చగా కేంద్రబడ్జెట్‌లో 2018ా19లో750కోట్లు, 2019ా20లో 1198కోట్లు, 2020ా21లో 1501కోట్లు, 2023ా24లో 220కోట్లు, తాజా బడ్జెపట్‌లో 450కోట్ల రూపాయలు కేటాయించారు.. కానీ రాష్ట్రప్రభుత్వం నిధులు కేటాయించనందున పురోగతి సాదించే పరిస్థితి లేదని అభిప్రాయపడుతున్నారు. నెల్లూరు జిల్లాలో అన్ని సర్వేలు గత ప్రభుత్వ హయాంలో వేగవంతంగా నిర్వహించి అన్నీ సిద్ధం చేయగా నిధులులేనందున భూసేకరణ జరగలేదని భావిస్తున్నారు. ఇప్పటికైనా నెల్లూరు,గుంటూరు,ప్రకాశం,చిత్తూరు జిల్లాల ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించి నడికుడి రైలుమార్గం ఏర్పాటుకు తగినంతగా నిధులు రాబట్టి వేగవంతంగా పనులు పూర్తిచేయించి ఈ ప్రాంతాల ప్రజలకు రైలుయోగం కల్పించాలని సర్వత్రా కోరుతున్నారు. ఈ రైలుమార్గంపై అందరూ ఎంతో ఆశలు పెటుకున్నారు. మరి రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్రంకేటాయించినంత నిధులు కేటాయించి రైలుమార్గం పూర్తయ్యేందుకు చర్యలు తీసుకోవాలని, మెట్టప్రాంతాల ప్రజల కలసాకారం చేయాలని సర్వత్రా కోరుతున్నారు.

## ప్రమాదరహిత సమాజం లక్ష్యం కావాలి - ఎంవిఐ రాములు



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** వాహనాలను తగు జాగ్రత్తలతో నడపాలని, వాహనాలు నడిపేవారు నిబంధనలు పాటించాలని, అప్రమత్తంగా ఉంటూ ప్రమాదరహిత సమాజం కోసం సమిష్టి కృషి సాగించాలని ఆత్మకూరు మోటర్‌వెహికల్ ఇన్స్‌పెక్టర్ ఎం.రాములు కోరారు. బుధవారం జాతీయరహదారి భద్రతామాసోత్సవాల అవగాహనా కార్యక్రమంలో భాగంగా పలువురు ఉద్యోగులు, విద్యార్థులు తదితరులతో ర్యాలీ నిర్వహించారు. ఎంవిఐ రాములు, ఆర్టీసీ డిపో కరిమున్నీసాబేగమ్‌లు ఈర్యాలీలో పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు. రాములు ప్రసంగిస్తూ వాహనాలను నడిపేవారు ఏమాత్రం జాగ్రత్తలు పాటించకున్నా, నిర్లక్ష్యం వహించిన ప్రమాదాలు జరిగి తీవ్ర నష్టంవాటిల్లే పరిస్థితి ఏర్పడుతుందని, తద్వారా ఆయా కుటుంబాల్లో కూడా తీవ్ర ఇబ్బందులు తలెత్తగలవన్నారు. వాహనాలను మద్యం సేవించి,సెల్‌ఫోన్ మాట్లాడుతూ నడపరాదని, ప్రశాంతతతో నడపాలని, ఏకాగ్రత పాటించాలని, రోడ్డు నిబంధనలు పాటించాలని, ఓవరల్‌లోడ్, ఓవర్‌స్పీడ్ ఉండకూడదని పేర్కొన్నారు. ప్రమాదాలు జరుగకుండా అందరూ సురక్షిత ప్రయాణాలు సాగించాలన్న లక్ష్యంగా ప్రతిఏటా రహదారి భద్రతావారోత్సవాలు, మాసోత్సవాలు నిర్వహిస్తుంటామని, అంతేకాకుండా ఏడాదిపొడవునా నిరంతరప్రక్రియగా రహదారి భద్రత గురించి అవగాహన కల్పిస్తుంటామన్నారు. సమాజంలో అన్నివర్గాల వారు కూడా వాహనాలు నడపడంలో మెళుకువలు పాటించడంతోపాటు ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని, విద్యార్థులు తమ కుటుంబాల్లో అవగాహన పెంపొందించాలని రాములు సూచించారు. ఏదేని రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయంలో అందుబాటులో ఉండేవారు వెంటనే స్పందించాలని, క్షతగాత్రులను సత్వరమే హాస్పిటల్స్‌కు తరలించి వైద్యచికిత్సలు అందేలా మానవతా ధృక్పథంతో స్వచ్ఛందంగా కృషిచేయాలని కూడా ఎండివో రాములు కోరారు. ఆర్టీసీ బస్సులు, స్కూల్ వాహనాలు, ద్విచక్రవాహనాలు, భారీ వాహనాలు నడిపేవారంతా కూడా తగు జాగ్రత్తలు పాటించాలని, అందరూ సురక్షితంగా ఇళ్ళకు, గమ్యాలకు చేరుకునేలా జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది, పలువురు కార్మికులు, విద్యార్థులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## భవాని ఆదరణ కేంద్రంలో కండ్లగుంట లక్ష్మీత జన్మదిన వేడుకలు



**కావలి మేజర్ న్యూస్:** కావలి సోమశిల ప్రాజెక్ట్ మాజీ చైర్మన్ కల్లగుంట మధుబాబు నాయుడు మనవరాలు రెండో పుట్టిన రోజు సందర్భంగా బుధవారం భవాని ఆదరణ కేంద్రంలో అనాదుల కు మరియు ఎయిడ్స్ బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు అదేవిధంగా భోజన ఏర్పాట్లు కూడా చేశారు. ఈ సందర్భంగా మధు బాబు నాయుడు మాట్లాడుతూ, పుట్టినరోజు వేడుకలను అనాధ శరణాలల్లోనూ పేదల మధ్య జరుపుకోవడం ఎంతో సంతోషమని తెలిపారు. ఈ ఈ కార్యక్రమం భవాని సొసైటీ వ్యవస్థాపకులు సింహాద్రి ,తిరుపాలు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కావలి నూతన తాసిల్దార్ని కలిసిన యానాది సంక్షేమ సంఘం.

**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో సోమవారం నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన తాసిల్దార్ నగేష్ ను యానాది సంక్షేమ నాయకులు మరియు కొత్తపల్లి గ్రామ కమిటీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి కలిశారు. అనంతరం పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా చైర్మన్ రాపూర్ కిష్టయ్య కావలి మండల నాయకులు తలపల ప్రకాశం ,తలపల సుందరయ్య, యువరాజ్, జకరయ్య ,జనార్ధన్, సీనయ్య, చలంచర్ల వెంకట శేషయ్య, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.



## నడికుడి రైలుమార్గ నిర్మాణానికి కేంద్రం 450కోట్లు కేటాయింపు

### -బిజెపినేత “కంది”



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** కేంద్రప్రభుత్వం బడ్జెట్‌లో నడికుడిశ్రీకాళహస్తి రైలుమార్గ నిర్మాణానికి 450కోట్ల రూపాయలు కేటాయించడం అత్యంత హర్షణీయమని ఆత్మకూరు నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కంది మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. ఈరైలు మార్గం మెట్టప్రాంతవాసులు చిరకాలవాంఛ అని, నడికుడినుండి కనిగిరి, పొదిలి, పామూరు, వింజమూరు,ఆత్మకూరు, వెంకటగిరి ప్రాంతాలమీదుగా ఈరైలు మార్గం ఏర్పాటు కానుందని, పూర్తయితే అత్యంత ప్రయోజకరమని, సౌకర్యవంతమని మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. కేంద్రప్రభుత్వం పెద్దఎత్తున నిధులు మంజూరుచేసి మెట్టప్రాంత ప్రజల కలను సాకారం చేసే యత్నం చేస్తుందన్నారు. ఈరైలు మార్గం ఏర్పాటైతే హైదరాబాదు ప్రాంతంనుండి తిరుపతికి దాదాపు 80కిలోమీటర్ల దూరం తగ్గుతుందన్నారు. వ్యవసాయ ఉత్పత్తులు, వర్జీనియా పొగాకు, పండ్లతోటల ఉత్పత్తుల ఎగుమతులకు, అవసరమైన దిగుమతులకు ఎంతో సౌకర్యం కాగలదని, వాణిజ్యపరంగా వృద్ధి చెందుతుందని మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి, సంక్షేమానికి, మౌళికవసతుల కల్పనకు కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతా క్రమంలో పెద్దఎత్తున నిధులు కేటాయిస్తుందని, జాతీయ రహదారులు, రైల్వేలైన్ల నిర్మాణాలకు కూడా అధికంగా నిధులు కేటాయిస్తుందని, అందులో భాగంగా నడికుడిశ్రీకాళహస్తి రైలుమార్గానికి కూడా 450కోట్ల రూపాయలు కేటాయించిందని ఆయన పేర్కొంటూ ప్రధానమంత్రి నరేంద్రమోడీకి మల్లికార్జునరెడ్డి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## ఎన్నాళ్ళకెన్నాళ్ళ కెన్నాళ్ళకో ... మలాథియాన్ యోగం ఆత్మకూరుకు....



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఎన్నాళ్ళకెన్నాళ్ళకో మలాథియాన్ పిచికారీ యోగం ఆత్మకూరుకు అంటూ బుధవారం పట్టణంలో కొందరు కూనిరాగాలు తీస్తున్నారు. బుధవారం పట్టణంలో అక్కడక్కడా దోమల నివారణకు మలాథియాన్‌ను పిచికారి చేయించారు. రెండు రోజుల క్రితం 5వవార్డులో బ్లీచింగ్ కూడా చల్లించారు. ఇంతకూ ఈ కూనిరాగాలేమిటంటే గత రెండేళ్ళుగా ఆత్మకూరులో బ్లీచింగ్ చల్లడం కానీ, మలాథియాన్ పిచికారి చేయించడం కానీ జరగలేదని అందరూ ఆవేదన చెందుతుండేవారు. అటు అధికారులు కానీ, ఇటు పాలకులు కానీ పట్టించుకోలేదు. అయితే ఎవరైనా ప్రజాప్రతినిధులు వచ్చే రోజు మాత్రం రోడ్డు అంచుల బ్లీచింగ్ అనబడే సున్నంతో గీరలు గీస్తుండేవారు. అయితే నాలుగురోజులక్రితమే ఆత్మకూరు మున్సిపల్ కమీషనర్‌గా నూతనంగా నియమితులైన షేక్ ఫజులుల్లా బాధ్యతలు స్వీకరించారు. ఆత్మకూరులో పారిశుధ్య పరిస్థితి, దోమల బెడద గమనించారు. వెంటనే కార్యసాధకుడయ్యారు. తొలిగా 5వవార్డులో పర్యటించి పరిస్థితి పరిశీలించారు. స్పెషల్‌డ్రైవ్ నిర్వహింపజేసి బ్లీచింగ్ చల్లించారు. బుధవారం పలు ప్రాంతాల్లో దోమల నివారణకు మలాథియాన్‌ను పిచికారీ చేయించారు. ఎట్టకేలకు పారిశుధ్యమెరుగుకు, దోమల బెడద నివారణకు నూతన కమీషనర్ శ్రీకారం చుట్టారని సర్వత్రా సంబరపడుతూ ఆయనను అభినందిస్తున్నారు.

# సీఎం జగన్ ముస్లింల పక్షపాతి సీఎం జగన్.



**గూడూరు రూరల్.మేజర్ న్యూస్.:** ఏపీ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముస్లింల పక్షపాతి అని మరోసారి రుజువైందని వైసీపీ మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎండి. మగ్దూమ్ మొహిద్దీన్ మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి రాష్ట్రంలోని ఏడు నియోజకవర్గాలలో ముస్లింలకు వైసీపీ అభ్యర్థులుగా అవకాశం కల్పించడం శుభ పరిణామమన్నారు. రాష్ట్రంలోని మైనారిటీలు 90 శాతం వైసీపీ వెంటే ఉన్నారని ఆయన స్పష్టం చేశారు. మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రి చేసుకుంటామన్నారు. అలాగే గూడూరు నియోజకవర్గంలోనూ అత్యధిక మెజారిటీతో మేరిగ మురళీధర్ ను గెలిపించుకుంటామన్నారు. వైసీపీ నాయకులు షేక్. కాలేషా, జి. జలీల్ లు మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లలా భావించి అన్ని వర్గాల ప్రజలకు సంక్షే ఫలాలు అందించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి అన్నారు. నెల్లూరు సిటీ అభ్యర్థిగా మహమ్మద్ ఖలీల్ అహ్మద్ కు కేటాయించడం హర్షణీయమన్నారు. రాష్ట్రంలో మైనారిటీలకు కేటాయించిన ఏడు స్థానాలలోనూ భారీ మెజారిటీతో వైసీపీ గెలవనుందని తెలిపారు. ఈ సమావేశంలో వైసీపీ నాయకులు మగ్దూమ్,అల్తాఫ్, కాలేషా, జలీల్, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

# కాపులకు రిజర్వేషన్ అందనిద్రాక్షేనా

### -కోర్టు వాయిదాతో ఆశలపై నీరేనా

### -ఎన్నికల్లో హామీ లభించేనా

### -రాష్ట్రంలో 21.15శాతం కాపు జనం

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో 21.15శాతం మంది జనాభాగా ఉన్నామని చెబుతున్న కాపులు నాలుగుదశాబ్దాలుగా తమను బిసిల జాబితాలో చేర్చాలన్న ఉద్యమాలు ఉవ్వెత్తున నిర్వహించగా అందరూ హామీలిచ్చారే తప్ప అమలుకు నోచుకొనకపోగా ఈ అంశం మరుగునపడిందని, ఇటీవల కాపులకు 5శాతం రిజర్వేషన్ అంశం కోర్టులో కొందరు వేసిన పిటిషన్ విచారణ జనవరికి వాయిదా పడింది. మార్చిలో ఎన్నికల నోటిఫికేషన్ రానుండి. ఏప్రెల్‌లో ఎన్నికలు జరుగనున్నాయంటున్నారు. ఇక రిజర్వేషన్ అందని ద్రాక్షేనా అని పలువురు కాపులు వ్యాఖ్యానిస్తున్నారు. రాష్ట్రంలో ఎన్నికల్లో కీలకంగా మారుతున్న కాపులు ఎన్నికల అనంతరం కరివేపాకులాగా అవుతున్నారని వారభిప్రాయపడుతున్నారు. అనాదిగా ఎన్నో ఉద్యమాలు జరిగినా కాపుసంఘ నాయకుడు, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం దాదాపు20లక్షల మందితో మహోద్యమం, దీక్ష నిర్వహించగా నాటి ప్రభుత్వం ఉద్యమాన్ని అణగదొక్కిందని, దీక్షను భగ్నం చేశారని, హింసాత్మకంగా వ్యవహరించారని, అక్రమకేసులు బనాయించారని వారు ఆవేదనతో చెబుతున్నారు. రాష్ట్రంలోని పాతజిల్లాలవారీగా చూస్తే నెల్లూరుజిల్లాలో 15శాతం, అనంతపురంలో 20, చిత్తూరులో 22, కడపలో 25, తూర్పుగోదావరిలో 25, గుంటూరులో 20, కృష్ణాలో 20, కర్నూలులో 15, ప్రకాశంలో 20, శ్రీకాకుళంలో 20, పశ్చిమగోదావరిలో 23, విశాఖపట్టణంలో 22, విజయనగరం జిల్లాలో 28శాతంగా కాపులున్నారని చెబుతుంటారు. అయితే గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కేంద్రప్రభుత్వం నుండి ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రకటించిన ఇబిసిలకు 10శాతం రిజర్వేషన్‌లో 5శాతం కాపులకు కేటాయించేలా నిర్ణయించి ఈమేరకు చట్టబద్ధత కల్పించాలని కేంద్రానికి పంపారని, అనంతరం అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆ అంశాన్ని కనుమరుగుచేశారని వారు చెబుతున్నారు. కానీ 50శాతం రిజర్వేషన్ అనేది రాష్ట్ర ముఖ్యమంత్రుల చేతుల్లో లేదని, అయితే కేంద్రప్రభుత్వం కూడా అనాదిగా ముక్తకంఠంతో కోరుతున్న కాపుల బిసి రిజర్వేషన్ విషయం పట్టించుకోవడం లేదని, ఏ ప్రజాప్రతినిధి కూడా అందుకు యత్నించడం లేదని, కాపు,తెలగ,బలిజ,ఒంటరి పేర్లతో రాష్ట్రంలో అధికంగా ఉన్న తమను ఎన్నికల సమయంలో ఓట్‌బ్యాంకుగా వాడుకునేందుకు యత్నిస్తుంటారని, బుజ్జగిస్తుంటారని, అంతర్గతకలహాలు సృష్టిస్తుంటారని, పబ్బంగడుపుకొని వదిలేస్తుంటారని కాపు సంఘ నాయకులు వెలిశెట్టి శ్రీహరిరాయల్ తదితరులు చెబుతుంటారు. కాపులు రాజకీయంగా ఎదిగితే తమ మనుగడకు ముప్పుగా భావించి అన్ని రాజకీయపార్టీల వారు బిసిల జాబితాలో చేర్చకపోగా ఉద్యమాలను అణగదొక్కుతుంటారని, కాపుల పట్ల అభిమానం చూపినట్లే నటించి కాలంగడుపుకుంటుంటారని వారు ఆవేదనతో వ్యాఖ్యానిస్తున్నారు. కాపులకు రిజర్వేషన్ లేనందున విద్య,ఉద్యోగాల్లో అవకాశాలు కోల్పోతున్నామని వారు వాపోతున్నారు. గతంలో ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య కాపులకు బిసి రిజర్వేషన్ కల్పించగా మద్రాసురాష్ట్రం నుండి విడిపోయినప్పటినుండి కాపులపై కుట్రపన్నారని, రిజర్వేషన్ సౌకర్యం రద్దుచేశారని, ఎలాంటి కమీషన్‌లు కూడా లేకుండా రద్దు చేశారని, ఉద్యమించిన కాపులకు కాసుబ్రహ్మానందరెడ్డి, వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి, ఎన్‌టిరామారావు, నారా చంద్రబాబునాయుడు తదితరులు హామీలిచ్చినా అమలు చేయలేదని, జగన్మో హన్‌రెడ్డి అసలు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా మాట్లాడారని వారంతా ఆవేదనతో చెబుతున్నారు. రాష్ట్రంలో 1910నుండి 1956వరకు, 1961నుండి 1966వరకు తెలగ,బలిజ,కాపులు బిసిల జాబితాలో ఉండేవారని, అనంతరం ఎలాంటి కమీషన్‌ల నివేదికలు లేకుండానే రద్దు చేశారని, అన్నిరంగాల్లో వెనుకబడిన కాపు,బలిజ,తెలగ,ఒంటరి సంఘీయులు బిసిల జాబితానుండి తొలగించినందున విద్య,ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కోల్పోతున్నారని, ఎన్ని ఉద్యమాలు నిర్వహించినా ఫలితం లేకపోయిందని, ఎవరూ కనికరించలేదని కాపులు తీవ్ర మనోవేదనతో ఉన్నారు. తమ రిజర్వేషన్లపై 1995లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పును కూడా అమలు చేయనందున తాము తీవ్రంగా నష్టపోతున్నామనికర్నాటక,తమిళనాడుల్లాగా రిజర్వేషన్ 69శాతంకు పెంచాలని కోరినా, 2004,2009లో కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలు కూడా నెరవేరలేదని వారు మనోవేదన చెందుతున్నారు. కాపుల్లో కొన్ని కులాలు కొన్ని జిల్లాల్లో బిసిలుగా, మరికొన్ని జిల్లాల్లో ఓసిలుగా ఉన్నారని, అందరికీ రిజర్వేషన్ సౌకర్య సాధనకు మళ్లీ అదునుచూసి ఒక ఉద్యమానికి శ్రీకారం చుట్టేందుకు తమ రాష్ట్ర నాయకులు యోచిస్తున్నారని వారు చెబుతున్నారు. మరి ప్రభుత్వం వారి విషయం పరిశీలిస్తుందేమో చూడాల్సి ఉంది.

# కావ్యాన్ని కలిసిన కావలి రూరల్ ప్రాంతం పెద్దకాపులు భరోసా కల్పించిన కావ్య.

**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో బుధవారం కావలి రూరల్ ప్రాంత మత్స్యకారులు పెద్దకాపులు కావలి నియోజకవర్గం టిడిపి నాయకులు కావ్య కృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. మత్స్యకారుల రాకతోక కావ్య కృష్ణారెడ్డికి మరింత బలాన్ని చేకూర్చినది. వారి భేటీని ప్రాముఖ్యత వారి భేటీతో ప్రాముఖ్యతను సంతరించుకున్నది. ఈ సందర్భంగా మత్స్యకారులు మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి ప్రకటించడంతో వారికి శుభాకాంక్షలు తెలపడానికి మేమంతా కలిసి వచ్చామని మత్స్యకార గ్రామాల్లో అనేక సమస్యలు ఉన్నాయని రాబోయే టిడిపి, జనసేన పార్టీ సంయుక్త ప్రభుత్వంలో సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని కావ్య కృష్ణారెడ్డి హామీ ఇచ్చారని వారు తెలిపారు. ఈ సందర్భంగా కావ్యాకృష్ణారెడ్డి మత్స్యకారుల గ్రామ కాపులను ఆప్యాయంగా పలకరించి వారి సమస్యలు క్షుణ్ణంగా విని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ మత్స్యకార పెద్దలు కాపులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# కుంభకోణాల జగన్ ప్రభుత్వాన్ని కూలదోయండి.అభివృద్ధి ప్రదాత చంద్రబాబును ఆశీర్వదించండి: గణపర్తి కిషోర్ నాయుడు.

### సూపర్ సిక్స్ పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు.

### 8వ రోజూ అదే ఉత్సాహం, ప్రజాదరణ,అభిమానం.

### అరవపాలెంలో ఇంటింటి తెలుగుదేశం,బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీపై ప్రచారం.



**చిట్టమూరు మేజర్ న్యూస్** ఇసుక నుండి మద్యం వరకు కుంభకోణాల జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని కూలదోసి,ప్రజా నేత,అభివృద్ధి ప్రదాత,స్వర్ణాంధ్రప్రదేశ్ సాధకుడు నారా చంద్రబాబు నాయుడుని ఆశీర్వదించాలని తెదేపా చిట్టమూరు మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు పేర్కొన్నారు.బుధవారం చిట్టమూరు మండలం అరవపాలెంలో స్థానిక సర్పంచ్ నల్లారెడ్డి రాజేష్ రెడ్డి,స్థానిక నాయకులు ప్రసన్నకుమర్,శివ, పోలయ్య,నరేష్ లతో కలిసి ఇంటింటికి తెలుగుదేశం,బాబు షూరిటీ- భవిష్యత్తు గ్యారెంటీపై ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ గూడూరు ఇన్చార్జి,మాజీ శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ఆదేశాల మేరకు రచ్చబండ నిర్వహించి తల్లికి వందనం ద్వారా ఒక ఇంట్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి ఏటా 15 వేల రూపాయలు,ఆడబిడ్డ నిధి ద్వారా ప్రతినెల 1500 రూపాయలు, అన్నదాతకు ఏటా 20 వేలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పన,3వేల రూపాయల నిరుద్యోగ భృతి,దీపం పథకం ద్వారా సంవత్సరానికి నాలుగు సిలిండర్లు ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు మినీ మేనిఫెస్టోను వివరించారు.సూపర్ సిక్స్ పథకాలతో పాటు సంక్షేమం, అభివృద్ధే అజెండగా తెలుగుదేశం పాలన ఉంటుందన్న ఆయన బాబు వస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. మినీ మ్యానిఫెస్టోలోని పథకాలు పేదల జీవితాల్లో వెలుగు నింపే అస్త్రాలాంటివని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇంటింట ప్రచారం నిర్వహించి,కర పత్రాలను పంపిణీ చేసి,2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి మద్దతు తెలిపి చంద్రబాబు నాయుడుని ఆశీర్వదించాలని అభ్యర్థించారు.8వ రోజు అరవపాలెంలో ప్రజాదరణ, అభిమానం తోడవడంతో ఉత్సాహంగా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఆరూరు గిరిబాబు నాయుడు,తిరుపతి పార్లమెంటరీ రైతు అధికార ప్రతినిధి మారంరెడ్డి జనార్దన్ రెడ్డి, నియోజకవర్గ బీసీ కార్యదర్శి సిహెచ్ మురళీధర్, నరమాల అంకబాబు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కల్లూరు మణి,ప్రధాన కార్యదర్శి ఉదయ్,గ్రామ పార్టీ అధ్యక్షులు గణపతిలతో పాటు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తునపాల్గొన్నారు.

# సమ్మె కాలపు ఒప్పంద జీవోలును తక్షణం విడుదల చేయాలి.



### చాపల వెంకటేశ్వర్లు.

**నాయుడుపేట (మేజర్ న్యూస్):** మున్సిపల్ కార్మికుల సమ్మె కాలపు ఒప్పందాల జీవోలను వెంటనే విడుదల చేయాలని మున్సిపల్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ గౌరవ అధ్యక్షులు చాపల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సమ్మె జరిగి నెలరోజులు అవుతున్న సమ్మె కాలపు ఒప్పందాలను జీవోలు విడుదల చేయడంలో రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం కాలయాపన చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం 21000 ,ప్రమాదం మరణాలకు ఐదు లక్షల నుండి ఏడు లక్షలు వరకు పెంపు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ 75,000 తదితర హామీలకు సంబంధించి జీవోలు విడుదల చేయడంలో వైసీపీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని రాష్ట్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీస వేతనాలు పెంచాలని కార్మికులు అడుగుతుంటే ప్రభుత్వం ఆర్థిక ఆర్థిక ఇబ్బందుల్లో ఉందంటూ చెప్పి నేడు రాష్ట్ర వ్యాప్తంగా సిద్ధం పేరుతో ప్రచార ఫ్లెక్సీలు కోసం 600 కోట్లు కేటాయించడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డి సిద్ధం పేరుతో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలతో ఆయన ఇంటికి పోవడం ఖాయమని రాష్ట్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ఇకనైనా రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులు సమ్మె కాలపు ఒప్పందాల జీఓ లను విడుదల చేయాలని అలా జరగనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు బి గోపాలయ్య, మున్సిపల్ కార్మికుల యూనియన్ నాయకులు మధు, లచ్చమ్మ, ఆరావళి తదితరులు పాల్గొన్నారు.

### మండల జై భారత్ పార్టీ అధ్యక్షుడుగా- కొవ్వారపు



**సీతారామపురం మేజర్ న్యూస్** సీతారామపురం మండల జై భారత్ పార్టీ అధ్యక్షులుగా కొవ్వారపు వెంకటేష్ ను నియమించామని ఉదయగిరి నియోజకవర్గ జై భారత్ పార్టీ ఇంచార్జ్ ముప్పాళ్ళ శ్రీరామరాజు తెలిపారు. బుధవారం నాడు సీతారాంపురం మండలంలో క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టామని తెలిపారు. పార్టీ సభ్యత్వం తీసుకునేవారు అయిదు రూపాయల సభ్యత్వ రుసుము చెల్లించి సభ్యులుగా చేరాలని తెలిపారు. సభ్యత్వం తీసుకున్న వారి సమస్య సైతం సభ్యత్వ రుసుము రసీదులో చేర్చడం జరుగుతుందని తెలిపారు. జై భారత్ పార్టీ అధికారం వచ్చిన తర్వాత ప్రతి సభ్యుని సమస్యను సత్వరమే పరిష్కరిస్తామని తెలిపారు. మండల జై భారత్ పార్టీ అధ్యక్షులు వెంకటేష్ మాట్లాడుతూ మండలంలో పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని ప్రజల సమస్యలపై నిరంతరం గళం విప్పి పోరాటం చేస్తానని తెలిపారు.

### జమ్మవరం సచివాలయం తనిఖీ చేసిన ఎంపీడీవో



**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** ఏ.ఎస్ పేట మండలంలోని జమ్మవరం గ్రామంలో ఉన్న సచివాలయాన్ని ఎంపీడీవో కే. వెంకటేశ్వర్లు బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్పందన, అటెండెన్స్, మూమెంట్,రిజిస్టర్లు, పరిశీలించారు.అనంతరం విధి నిర్వహణలో ఆలసత్యం వహించవద్దని సచివాలయం ఉద్యోగస్తులకు సూచించారు. అలాగే స్పందన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు

## బాధ్యతల స్వీకరణ

**ఉదయగిరి మేజర్ న్యూస్.** ఉదయగిరి మేజర్ పంచాయతీ కార్యదర్శిగా షేక్ కరీముల్లా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న నరసయ్య వెంకటాచలం మండలం చెముడుగుంట పంచాయతీకి బదిలీ మండలంలోని శకునాలపల్లి పంచాయతీ కార్యదర్శి కరీముల్లాకు అదనపు బాధ్యతలు అప్పగించడంతో ఆయన బుధవారం బాధ్యతలు స్వీకరించారు.

### వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు అనుమతి నిరాకరణ

**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు మండలం కాటేపల్లి పంచాయతీ పరిధిలో మాధవ నగర్ నందు జరుగుతున్న వాటర్ ప్లాంట్ నిర్మాణ పనులకు పంచాయతీ మెజారిటీ సభ్యుల తీర్మానం మేరకు అనుమతి నిరాకరించినట్లు పంచాయతీ కార్యదర్శి ప్రసన్న కుమారి తెలిపారు బుధవారం పంచాయతీ అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో మాధవ్ నగర్ వార్డు సభ్యులు ఈశ్వరమ్మ నీడ స్వచ్ఛంద సేవా సంస్థకు ప్రభుత్వం వాటర్ ప్లాంట్ కు కేటాయించిన స్థలం గ్రామ ప్రయోజనాలకు అవసరమై ఉన్నందున అక్కడ నిర్మాణం చేపట్టరాదని తెలిపారు అంతేకాకుండా పలువురు వార్డు సభ్యులు కూడా వాటర్ ప్లాంట్ నిర్మాణం నిలిపివేయాలని సూచించారు దాంతో సర్పంచ్ ఎం విజయలక్ష్మి ఉపసర్పంచి ఎం మధు రెడ్డి లు మాట్లాడుతూ సభ్యులు అభిప్రాయం మేరకు వాటర్ ప్లాంట్ సదరు స్థలంలో అనుమతి నిరాకరిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

### జల జీవన్ మిషన్ పథకంపై సమీక్షా సమావేశం



**వింజమూరు మేజర్ న్యూస్** జల జీవన్ మిషన్ పథకంపై స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో రాజేష్ బాబు హాజరయ్యారు ఈ సందర్భంగా ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ శర్మ మాట్లాడుతూ జలజీవన్ మిషన్ పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్రామ జల సంఘాల అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి 11 మంది సభ్యులతో గ్రామ జల సంఘ కమిటీలను ఏర్పాటు చేస్తామని తెలిపారు ఈ కమిటీలో ఇంజనీరింగ్ సహాయకులు పంచాయతీ కార్యదర్శి కన్వీనర్ లుగా ఉంటారన్నారు ఆ ప్రాంతంలో పొదుపు సభ్యులు 9 మంది సభ్యులుగా ఉంటారన్నారు ఈ కమిటీలు జల జీవన మిషన్ నిర్మాణ పనులను పర్యవేక్షిస్తూ త్వరితగతను పూర్తి చేయాల్సి ఉందన్నారు స్వచ్ఛ మంచినీటి గ్రామాలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యంగా ఉందన్నారు ఈ పనులను నిర్వహణకు 15 జల సంఘాలను గ్రామస్థాయిలో ఏర్పాటు చేశారని మీరు చేసే పనులను మండస్థాయిలో చర్చించారని తెలిపారు అలాగే జిల్లా కమిటీ జిల్లా స్థాయిలో క్రింది స్థాయిలో జరిగిన పనులను సమీక్షిస్తారని ఆయన తెలిపారు అదే విధంగా ఈ కమిటీలకు జాయింట్ ఖాతాలను ఏర్పాటు చేసి పనులను ప్రారంభిస్తారని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ కే వరప్రసాద్ ఏపిఎం సాల్మన్ రోజ్ పొదుపు సంఘ సభ్యులు సీసీలు తదితరులు ఉన్నారు

### వాకాడు ఏ పి యం గా భాధ్యతలు స్వీకరించిన మాదవి



**వాకాడు మేజర్ న్యూస్** వాకాడు క్లస్టర్ డి ఆర్ డి ఏ సీసీ గా పని చేస్తున్న కె మాదవి తిరుపతి జిల్లా డి ఆర్ డి ఏ పి డి జ్యోతి ఆదేశాల మేరకు వాకాడు మండలం ఏ పి యం గా భాధ్యతలు స్వీకరించారు.ఇంచార్జ్ ఏ పి యం,డాక్టర్ చంద్రబాబు మాదవి కి భాధ్యతలు అప్పగించారు.

# పోలింగ్ కేంద్రాలు తనిఖీ చేసిన తహసీల్దార్



**పెళ్లకూరు మేజర్ న్యూస్ :** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మండలంలోని పోలింగ్ కేంద్రాలను నూతనంగా పదవీ భాద్యతలు చేపట్టిన ప్రసాద్ రావు తనిఖీలు నిర్వహించారు. మండలంలోని కానూరు శిరసనంబేడు చిల్లకూరు గ్రామ పంచాయతీ ఉన్న పోలింగ్ బూతులను వారు పరశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో ఓట్లు వేయడానికి రానున్న ఓటర్ల కు కరెంట్ నీటి సదుపాయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆయన వెంట గ్రామ రెవిన్యూ అధికారులు వంశీ కృష్ణా బూత్ లెవల్ అధికారులు పాల్గొన్నారు.

## బిజెపి పల్లెకు పోదాం కార్యక్రమం



**కోట, మేజర్ న్యూస్** కోట మండలంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 9 ,10, 11 తేదీలలో పల్లెకి పోదాం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు సారంగం రమేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి క్షేత్రస్థాయిలో బలపడడమే లక్ష్యంగా నరేంద్ర మోడీ చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లడానికి మండలంలోని కార్యకర్తలతో విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించి పల్లెకి పోదాం కార్యక్రమానికి వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సారంగం రమేష్ బాబు ,అంబరీష ,వెంకటేశ్వర్లు ,శ్రీనివాసులు, తిరుపాలయ్య, మహేష్ ,పరుశురాం సాయి ,మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సీయంని కలసిన డీసీసీబీ చైర్మన్



**పెళ్లకూరు మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని బుధవారం నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలో పలు విషయాలను సీయం దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పటికే రెండు సార్లు సీయంను కలసిన డీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి బుధవారం మరోసారి కలవడంపై రాజకీయ ఆసక్తి నెలకొంది.

## సైకిల్ ఎక్కిన పునబాక యువత



**పెళ్లకూరు మేజర్ న్యూస్ :** మండలంలోని పునబాక గ్రామ పంచాయతీ కి చెందిన యువత శరత్, గురవయ్య, ప్రకాష్, శివ, విజయ్, రమణయ్య తెలుగుదేశం పార్టీ సైకిల్ ఎక్కారు. సూళ్లూరుపేట నియోజకవర్గ టీడీపి నెలవల సుబ్రహ్మణ్యం వారిని పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీ కుటుంబంలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా యువత మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీని గెలిపించె విధంగా కృషి చేస్తామని వారికి గట్టి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య, తాళ్ల యుగంధర్ గౌడ్, హరి బాబు నాయుడు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ ఆసరా వేలాది మందికి లబ్ధి చేకూరుతుంది.

### -లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ-నగర నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎండి.ఖలీల్అహ్మద్.



**నెల్లూరు మేజర్ న్యూస్:** నాలుగో విడత వైఎస్ఆర్ ఆసరా పథకంలో భాగంగా నెల్లూరునగరంలోని మైపాడు గేటు సెంటర్ వద్ద వున్న కెపిఆర్ కళ్యాణ మండపంలో నిర్వహించిన లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమానికి నగర నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎండి.ఖలీల్అహ్మద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. 2445 సహాయక సంఘాలలోని 24,450 మంది గ్రూపు సభ్యులకు రూ. 19.73 కోట్ల చెక్కును పంపిణీ చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. ముందుగా వైఎస్ఆర్ ఆసరా కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నగర నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎండి.ఖలీల్అహ్మద్ మాట్లాడుతూ జిల్లాలో పార్టీలకతీతంగా వేలాది మందికి లబ్ధి చేకూరుతోందని, చరిత్రలో ఇప్పటివరకు ఎవరూ ఇటువంటి కార్యక్రమాలు చేసిన సందర్భాలు లేవని, ఆ ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి మాత్రమె దక్కుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర నియోజకవర్గ కార్పొరేటర్లు, పలు బిసి కార్పొరేషన్ ఛైర్‌పర్సన్లు, వైఎస్ఆర్‌సిపి నాయకులు, మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ రవీంద్రపాల్గొన్నారు.

## విద్యుత్ స్తంభాన్ని ఢీకొని అగ్నికి ఆహుతైన కారు

**గూడూరు రూరల్. మేజర్ న్యూస్.** వెంకటగిరి నుండి గూడూరు వైపు వస్తున్న కారు అదుపుతప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొనడంతో షార్ట్ సర్క్యూట్ తో పూర్తిగా కాలిపోయి దగ్ధమైన సంఘటన గూడూరు మండల పరిధిలోని తిప్పవరపాడు జంక్షన్లో జరిగింది. ఈ సంఘటనను అక్కడే ఉన్నస్థానికులుగమనించిఅందులో ఉన్న నలుగురు వ్యక్తులను హుటాహుటిన కారు అద్దాలు పగలగొట్టి బయటికి తీశారు. సురక్షితంగా వ్యక్తులుప్రాణాలనుంచి కాపాడుకోగలిగారు.. అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించగా అగ్నిమాపక వాహనం ప్రమాద సంఘటన స్థలాలను చేరుకుని మంటలను అదుపు చేశారు. కారులో ఉన్న వ్యక్తులు ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన వారిగా హిందీలో. మాట్లాడుతున్నట్టు తెలిసింది.

## 300 మంది టిడిపి సభ్యత్వం నమోదు.



గూడూరు రూరల్. మేజర్ న్యూస్. NRIసుజనేష్ ప్రోత్సాహంతో పేటేటి శ్రీనివాసులు మరియు పేటి ప్రకాష్ లఆధ్వర్యంలోతెలుగుదేశం పార్టీలో 300 మంది సభ్యత్వాలు తీసుకోవడం శుభ పరిణామం గూడూరు అసెంబ్లీ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మరియు జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి పాశం సునీల్ కుమార్ అన్నారు .. గూడూరుపట్టణంలోనితెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గూడూరు మున్సిపాలిటీ పరిధిలోని 18 మరియు 19వ వార్డులకు చెందిన సుమారు 300 మంది తెలుగుదేశం పార్టీలో చేరారు . తెలుగుదేశం పార్టీ మరియు జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి పాశం సునీల్ కుమార్ వారి మెడలో పార్టీ కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోనికి సాదరంగా ఆహ్వానించారు . ఈ సందర్భంగా సునీల్ కుమార్ మాట్లాడుతూ పెట్టేటి కుటుంబానికి తెలుగుదేశం పార్టీకి విడదీయరాని బంధం ఉందని స్వర్గీయ పేటేటి సత్యంతో ఆయనకున్న సన్నిహిత్యాన్ని గుర్తు చేసుకున్నారు 24 గంటల పాటు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు పనిచేసే స్థానికుడైన తనను రాబోయే సార్వత్ ఎన్నికల్లో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు .ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు శ్రీనివాసులు టిడిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కిరణ్ కుమార్ శివకుమార్ , ఇజ్రాయిల్ కుమార్ , నరసింహులు , శ్రీనివాసులు సారంగం సుధీర్ ఫార్మర్ దుర్గారావు సాంబమ్మ , తదితరులు పాల్గొన్నారు.

## ఓ.పి.ఎస్ అమలు చేసే వారికే ఓటు

### మర్రిపాడు యుటిఎఫ్ నేతలు



**మర్రిపాడు మేజర్ న్యూస్:** ఓట్ ఫర్ ఓ పి ఎస్ అనే నినాదంతో పాత పెన్షన్ పునరుద్ధరణ రాజకీయ అజెండా కావాలని ఆకాంక్షిస్తూ యు.టి.ఎఫ్ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు ఈ రోజు మర్రిపాడు మండలంలోని %ఖుఖీ% నేతలు ఓట్ ఫర్ ఓ.పి.ఎస్ అనే పోస్టర్లను ఆవిష్కరించారు. మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల వద్ద పోస్టర్లను అంటించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారం చేపట్టిన వారం రోజుల్లోనే సిపిఎస్ రద్దు చేస్తామని గత ఎన్నికల ముందు వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు ఇచ్చిన హామీని విస్మరించారని అన్నారు. ప్రస్తుతం సిపిఎస్ బదులుగా తీసుకువచ్చిన జిపిఎస్ వల్ల ఎటువంటి ఉపయోగం లేదని తెలిపారు. రానున్న ఎన్నికల్లో ఓపిఎస్ సాధనే అజెండా చేయాలని అన్ని రాజకీయ పక్షాల నాయకులను మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో కలుస్తామని చెప్పారు. ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలన్నింటినీ కలుపుకొని ఓపిఎస్ సాధనే లక్ష్యంగా పనిచేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మర్రిపాడు మండల యు టి ఎఫ్ అధ్యక్షులు విజయ భాస్కర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి %ని% సుధాకర్, సహాధ్యక్షులు జీ.వి. సుబ్బారెడ్డి కిరణ్ జిశ్రీనివాసులు హరికృష్ణ రవి మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన తహసిల్దార్

### నాగరాజారావు

**కోట, మేజర్ న్యూస్** మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను బుదవారం తాసిల్దార్ నాగరాజారావు పరిశీలించారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. మండలంలో 52 పోలింగ్ కేంద్రాలు ఉండగా వాటిలో 12 కేంద్రాలలో మరుగుదొడ్లు ,విద్యుత్, వికలాంగులకు ర్యాంపులు తదితర ప్రాథమిక వసతులను పరిశీలించారు. రెవెన్యూ సిబ్బందికి తగు సూచనలు చేశారు. తాసిల్దార్ వెంట డిప్యూటీ తాసిల్దార్ మల్లికార్జునరావు తదితరులు ఉన్నారు.

# జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ అభివృద్ధిపై రాజ్యసభలో ప్రశ్నించిన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

**నెల్లూరు,మేజర్‌న్యూస్:** రాజ్యసభ సభ్యులు, జిల్లా పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి రాజ్యసభలో ఈ రోజు నెల్లూరు జిల్లాలో జువ్వలదిన్నెలో ఫిషింగ్ హార్బర్ అభివృద్ధి అంశంపై పలు ప్రశ్నలు వేశారు.

ఆంధ్రప్రదేశ్ లోని నెల్లూరు జిల్లాలోని జువ్వలదిన్నెలో ఫిషింగ్ హార్బర్ అభివృద్ధి ఎప్పుడు ప్రారంభమైంది?

(బి) ప్రాజెక్టు అంచనా వ్యయం, ప్రాజెక్టు పూర్తికి నిర్దేశించిన కాలపరిమితి

(సి) మొత్తం కేటాయించిన నిధులలో ఇప్పటివరకు ఖర్చు చేసిన మొత్తం వివరాలు

(డి) పై ప్రాజెక్టుకు ఏదైనా ఖర్చు మరియు సమయం అధికంగా ఉందాబీ అలా అయితే, దానికి కారణాలుబీ మరియు

(ఎఫ్) ప్రాజెక్ట్ ఎప్పటిలోగా పూర్తవుతుంది?

ఈ ప్రశ్నలకు కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్, జలరవాణా శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ లిఖితపూర్వకంగా సమాధానమిచ్చారు. నెల్లూరులోని జువ్వలదిన్నెలో ఫిషింగ్ హార్బర్ అభివృద్ధికి సంబంధించిన ప్రాజెక్టు 2020లో సెంట్రల్ సెక్టార్ స్కీమ్ కింద నీలి విప్లవం సమీకృత అభివృద్ధి మరియు ఫిషరీస్ డిపార్ట్‌మెంట్, పశుసంవర్ధక, పాడి పరిశ్రమ మంత్రిత్వ శాఖ, ఓడరేవులు, షిప్పింగ్, జలరవాణా శాఖ ఆధ్వర్యంలో కన్వర్జెన్స్ మోడ్‌లో సాగరమాల పథకం కింద ఈ ప్రాజెక్టు మంజూరు చేయబడిందన్నారు. ఈ ప్రాజెక్టు అమలు సెప్టెంబర్ 2021లో ప్రారంభమైనట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నివేదించిందని



చెప్పారు.ఈ ప్రాజెక్టు మొత్తం వ్యయం రూ.288 కోట్లలో కేంద్రం వాటా 138.29 కోట్లు అని వివరించారు. ఈ ప్రాజెక్టు పూర్తి చేయడానికి 4 సంవత్సరాల వ్యవధి కేటాయించామన్నారు. కేంద్ర వాటా రూ.138.29 కోట్లలో ఫిషరీస్, పశు సంవర్ధక శాఖ రూ.69.125 కోట్లు, ఓడరేవులు, షిప్పింగ్, జలరవాణా శాఖ సాగరమాల ప్రాజెక్టు కింద కేటాయించిన 69.125 కోట్ల నిధుల్లో బ్లూ రెవల్యూషన్ కింద రూ.69.15, రూ.62.23 కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. జువ్వలదిన్నె ప్రాజెక్టును ఫిబ్రవరి 28 నాటికి పూర్తి చేయనున్నట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నివేదించినట్లు చెప్పారు.

## వ్యాపారస్తులు కలిసి యోగక్షేమాలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే రామిరెడ్డి.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో బుధవారం ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి,ట్రంక్ రోడ్డు లోని వ్యాపారస్తుల్ని కలిసి యోగక్షేమాలు అడిగి తెలుసుకుంటున్నారు. అనంతరం వ్యాపారస్తులతో మాట్లాడుతూ, కావలి పట్టణంలోని ప్రశాంతంగా వ్యాపారస్తులు వ్యాపారం చేసుకుంటున్నారని వారు వ్యాపారులు ఎలా సాగుతున్నాయని అడిగి తెలుసుకుంటున్నారు. అనంతరం వ్యాపారస్తులు ఎమ్మెల్యే రామిరెడ్డి మాట్లాడుతూ, సంభాషణలలో రాజకీయం పక్షాలతో కలిసి మెలిసి ఉండడమే నా అభిమతం అని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలకు మంచి చేయడమే తమ పార్టీ అధినాయకుడు జగన్మోహన్ రెడ్డి నేర్పించారని కొంతమంది పని కట్టుకొని ప్రచారం చేస్తున్నారని తెలిపారు. ప్రజలకు మంచి చేయాలని ఉద్దేశంతోనే ఉన్నానని తెలిపారు. ఈ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి వెంట వైసీపీ పట్టణ నాయకులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, కేతిరెడ్డి జగదీశ్వర్ రెడ్డి,ఇతముక్కల చందు, మండలి కృష్ణారావు ,యాదగిరి వెంకటనారాయణ పుత్తూరు నాగాచారి, చీదెల కిషోర్ గుప్తా, మాలి, రామ్మోహన్ రెడ్డి, షేక్ షఫీ, వైఎస్ఆర్సిపి నేతలు తదితరులు ఉన్నారు.

## కావ్య పై ప్రజలు చూపుతున్న అభిమానం తట్టుకోలేక నా ఈ విమర్శలు.





### గతంలో ఈ విమర్శలు ఏమైనాయో... భయపడి ఇలాంటి విమర్శలు చేస్తున్నారా... ప్రజల్లో మిలియన్ డాలర్ల ప్రశ్న..

**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో రాజకీయాలు రోజురోజుకు ఉత్కంఠంగా మారనున్నాయి కావలి నియోజకవర్గం కావలి కావలి రూరల్ దగదర్తి అల్లూరు బోగోలు మండలాలు ఉన్నాయి గతంలో వైఎస్ఆర్సిపి అధికారం వైఎస్ఆర్ సీపీకి ముందు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉంది అయితే జగన్మోహన్ రెడ్డి చరిష్మా తో 2019లో ప్రజలు ఒక్కసారి అవకాశంతో గెలవడం జరిగింది. అయితే ప్రస్తుతం కావలి పట్టణంలో వైయస్సార్సీపి తెలుగుదేశం పార్టీల కోల్డ్ వార్ నడుస్తుంది. కావలి నియోజకవర్గం ప్రముఖ పారిశ్రామికవేత్త తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి పైన కొంతమంది ఎన్నడూ లేని విధంగా ఆరోపణలు చేస్తున్నారని అనడంలో సందేహం లేదు ఎందుకంటే కావలి నియోజకవర్గం లో ప్రజలు రోజురోజుకీ కావ్య మీద అభిమానం పెరుగుతుందని కొంతమందికి అసూయ తోభయము, ఆందోళన మొదలైనట్లు సమాచారం. కావ్య కృష్ణారెడ్డి గతంలో తన వ్యాపారాలలో ఎంతో మందికి జీవన ఉపాధి కల్పించిన పారిశ్రామికవేత్త ప్రస్తుతం ఇప్పుడు కూడా ఎన్నో వందల కుటుంబాలకు జీవన ఉపాధి కల్పిస్తూ వాళ్ళ కుటుంబాల్లో వెలుగు నింపిన వ్యక్తి కావ్య కృష్ణారెడ్డి అయితే ఆయన చేసిన మంచి పనులుప్రజలకు నచ్చాయి, అందుకనే ప్రజలు ఆయన తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా అధిష్టానం ఖరారు చేసిన తర్వాత కావలి రూరల్ మండలం, కావలి పట్టణం నియోజకవర్గం లో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఆయన అభిమానులు ప్రతిరోజు తండోపతండాలుగా వచ్చి ఆయనకి శుభాకాంక్షలు తెలుపుతూ, వేలమంది గజమాలతో, శాలువాలతో సత్కరించి సంబరాలు జరుపుకుంటున్నారు. ఆయన మీద ఉన్న ప్రేమ అభిమానాలు తట్టుకోలేని కొంతమంది దుష్ప్రచారానికి పాల్పడుతున్నారని అయినప్పటికీ ఇవి అన్ని ఏమి పట్టించుకోకుండా ఆయన కొట్టిపారేస్తూ కార్యకర్తలలో ప్రజలతో మమేకమై తన భరోసాని కల్పిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ రాబోయే 2024 ఎన్నికల్లో కావలి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపు పొందె వ్యక్తి కావ్య అని విశ్లేషకులు భావిస్తున్నారు. అందువల్లనే ప్రత్యర్థులు మరియు కొంతమంది ఇటువంటి విష ప్రచారాలు చేస్తున్నారని,ఈ విష ప్రచారం ఎందుకు చేస్తున్నారని కావలి నియోజకవర్గం లో ప్రతి చోట ప్రజల్లో అంతులేని ప్రశ్నగా మిగిలిపోయింది. కాబట్టి ప్రజలు ప్రతి ఒక్కరు ప్రతిది గమనిస్తున్నారని ప్రజలు, ప్రజా సంఘాలు అయితే తెలిపాయి.

## డిమాండ్కు అనుగుణంగా అదనపు ట్రాన్స్ ఫార్మర్స్

### .. విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సోమశేఖర్ రెడ్డి



**నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్)**నెల్లూరు విద్యుత్ భవన్ లోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టౌన్ కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఏ. సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ వేసవిలో విద్యుత్ డిమాండ్ ఎక్కువుగా ఉంటుందని అధిక లోడ్ ఉన్న ప్రాంతాలల్లో అదనపు (ఇంప్రూమెంట్) ట్రాన్స్ఫార్మర్స్ ను ఏర్పాటు చేశామని తెలిపారు. ఇప్పటివరకు బి.వి. నగర్, హరనాథ్ పురం, కోటమిట్ట మరియు డైకస్ రోడ్ సెక్షన్స్ నందు ఏర్పాటు చేసి ఛార్జ్ చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటి వరకు 6 అదనపు ట్రాన్స్ఫార్మర్స్ ఏర్పాటుచేశామని త్వరలోనే అన్ని సెక్షన్స్ లో ఏర్పాటుచేస్తామని తెలిపారు. దాదాపు 25 లక్షల రూపాయలతో ఏర్పాటు చేశామని ఈ అదనపు ట్రాన్స్ఫార్మర్స్ ఏర్పాటు కు అన్ని విధాలా సహకరించిన ఏపీ ఎస్పీడీసీఎల్ చైర్మన్%ఒ%మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోష రావుకి జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ వి.విజయన్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు. మరియు వినియోగదారులు విద్యుత్ కు సంబంధించి ఎటువంటి సమస్యలు ఉన్న 9133331912 వాట్సప్ నెంబర్ కు వాట్సప్ చేయవచ్చని తెలిపారు. అలాగే ప్రతి సెక్షన్ కు ఫ్యూజ్ ఆఫ్ కాల్ నెంబర్లు ఉన్నాయని వాటికి కూడా ఫోన్ చేసి తెలుపవచ్చని తెలియచేశారు.

## డివిజన్ లో తాగునీటి కష్టాలకు చెక్

### - మేరుగ



**గూడూరు, మేజర్ న్యూస్** డివిజన్ లోని ప్రజల తాగు అవసరాలకు గంగ జలాలు విడుదలకు ఆదేశాలు ఇచ్చినట్లు నియోజకవర్గ ఇన్ చార్జ్ ఎంఎల్సి మేరుగ మురళీధర్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ఆద్వర్యంలో తాడేపల్లి లోని సీఎం క్యాంప్ ఆఫీసులో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి విన్నవించినట్లు తెలిపారు. సూళ్లూరుపేట, వెంకటగిరి, గూడూరు నియోజకవర్గ ప్రజల త్రాగునీటి మరియు రైతుల వ్యవసాయ అవసరాల మేరకు 1టీఎంసీ నీటిని విడుదల చేయవలసిందిగా ముఖ్యమంత్రిని కల్సి కోరామన్నారు. సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య కూడ ఉన్నారు. దీనిపై స్పందించిన జగన్ మోహన్ రెడ్డి నీటిని విడుదల చేయవలసిందిగా అధికారులను ఆదేశించారు. నీటిని విడుదల చేయుటకు అంగీకరించిన సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డికి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు దీంతో సూళ్లూరుపేట, వెంకటగిరి, మరియు గూడూరు నియోజకవర్గ ప్రజలు మరియు రైతులు హర్షం వ్యక్తం చేశారు.